౭. మిక్కిలి ఆసక్తితో విను — అనే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడతారు

౮. తర్జుమా = అనువాదం

౯. బృందం = సమూహం, గుంపు ( పర్యాయ పదాలు)

10. ముత్యము - ప్రకృతి

11. శరము = బాణము, రెల్లు, నీరు (నానార్థాలు)

1౨. సవర్ణదీర్ఘసంధి

13. శత్రువు యొక్క రాజ్యము

14. నాటక ప్రదర్శన జరగలేదు

# BT -19

# Self-Assessment Model Paper -3 (2024-25)

# TELUGU - valuation

CLASS: IX **ఎన్. పార్థ సారథి. పాఠశాల సహాయకులు (తెలుగు) — ౯౮౬౬౬౪౭౦౪౭** Time: 60Mins

## I. అవగాహన - ప్రతిస్పందన : (౮ మా)

1. కింది పరిచిత పద్యమును చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి 4 మా

అ) హంస సిద్ధార్థుని చేతిపై వాలింది

ఆ) గౌతముని కళ్ళల్లో ఆనంద భాష్పాలు జాలువారాయి

ఇ) సభలో ఉన్నవారందరు జయజయ ధ్వానాలు చేశారు

ఈ) ఒక అర్థవంతమైన ప్రశ్నను రాసినందులకు ఒక మార్కు ఇవ్వవలెను

**౨. కింది పరిచిత గద్యమును చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి 4 మా**

అ) రిచెల్ శ్రీ రూబెన్ పండితుని శిష్యురాలు

ఆ) బెర్లిన్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ శ్రీ హూబర్ పండితుడు

ఇ) రిచెల్ 15 సంవత్సరాలు సంస్కృత, పాళీ భాషలలో అధ్యయనం చేసింది

ఈ) ఒక అర్థవంతమైన ప్రశ్నను రాసినందులకు ఒక మార్కు ఇవ్వవలెను

## II. వ్యక్తీకరణ — సృజనాత్మకత: (16 మా)

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. ౨ x 4 = ౮ మా**

**3. "తీర్పు" పాఠ్యభాగ కవిని గురించి రాయండి**

**పేరు** : జంధ్యాల పాపయ్యశాస్త్రి

**కాలం** : జననం 04.0౮.1౯1౨, మరణం : ౨1.06.1౯౯౨

**తల్లిదండ్రులు** : మహాలక్ష్మమ్మ, పరదేశయ్య.

**జన్మస్థలం :** గుంటూరు జిల్లా కొప్పర్రు

**రచనలు :** ఉదయశ్రీ, విజయశ్రీ, కరుణశ్రీ, తెలుగుబాల శతకం - చిన్నవి, పెద్దవి 76 గ్రంథాలు రచించారు.

**ప్రత్యేకతలు :** కవిగా, పండితులుగా, విమర్శకులుగా, వ్యాఖ్యాతగా, సంపాదకులుగా, బాలసాహిత్య కథకులుగా, బహుముఖ ప్రజ్ఞకు ప్రతీకగా నిలిచారు.

**కలం పేరు :** కరుణశ్రీ

**4. "యాత్రారచన " ప్రక్రియను గురించి రాయండి**

**ప్రక్రియ - యాత్రారచన**

యాత్రికుడు తాను పొందిన యాత్రానుభవాలను గ్రంథస్థం చేయడాన్ని 'యాత్రారచన' అంటారు. వ్యక్తులు. స్వదేశంలో కానీ, విదేశంలో కానీ విశిష్టత కలిగిన ప్రదేశాలను దర్శించినప్పుడు అక్కడి విశేషాలను, పొందిన అనుభూతిని, అనుభవాలను వివరిస్తూ వర్ణనాత్మకంగా రాయడమే యాత్రారచన.

**కింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానం రాయండి 1 X 8 = 8 మా**

**5. మీకు దగ్గర్లోని రైతు/ఆరోగ్య కార్యకర్త /శ్రామికుడు/పోలీసు/ప్రజాప్రతినిధి - వీరిలో ఎవరితోనైనా ముఖాముఖి (ఇంటర్వ్యూ) నిర్వహించేందుకు 10 ప్రశ్నలు తయారుచేయండి.**

జ. **రైతు -------గారితో ముఖాముఖి :**

1. ------------ గారు నమస్కారం. ఎలా ఉన్నారు ?
2. వ్యవసాయం పనులు ఎలా ఉన్నాయి ?
3. ఎకరానికి ఎన్ని బస్తాలు దిగుబడి వస్తాయండి?
4. మిర్చికి మంచి గిట్టుబాటు ధర ఉన్నదా ? రాఘవయ్య గారు ?
5. మేలు జాతి విత్తనాలు ప్రభుత్వం ఏమైనా అందజేస్తారాండి !
6. దళారీల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏమైనా పంటలను కొనుగోలు చేస్తుందా ?
7. వ్యవసాయం ద్వారా మీ కుటుంబ ఆర్థిక స్థితిగతులెలా ఉన్నాయి ?
8. ప్రభుత్వం తక్కువ వడ్డీకి ఋణాలు ఏమైనా ఇస్తుందా ?
9. ఋణమాఫీ వలన రైతులకు లాభమా ? ప్రభుత్వానికా ?
10. ఈ ప్రభుత్వం రైతులకు మేలు ఏమైనా చేస్తుందా ?

**(పై విధంగా అడిగిన వారిలో ఎవరితోనైనా ముఖాముఖి (ఇంటర్వ్యూ) నిర్వహించేందుకు 10 ప్రశ్నలు తయారుచేయాలి)**

**(లేదా)**

**'తీర్పు' నాటికగా ప్రదర్శించడానికి వీలుగా గౌతముడు, దేవదత్తులు సంభాషణను రాయండి.**

**గౌతముడు, దేవదత్తుల సంభాషణ:**

**దేవదత్తుడు** ; ఓ రాజకుమారా! నీ దగ్గర ఉన్న రాయంచ నా భుజశక్తికి ఫలితం. ఇది మానస సరోవరంలో ఉన్న తామర కాడలను భుజించి బాగా బలంగా ఉంది, దీని మాంసం నాకే చెందుతుంది.

**గౌతముడు** : సోదరా! ఎక్కడో పుట్టి, స్వచ్ఛమైన గాలి పీల్చి, ఇతరుల జోలికి పోకుండా, ఏదో తిని ఆకాశంలో విహరించే రాజహంసపై నీ రాక్షస బుద్ధి చెల్లుతుందా ? నీకు బాణం గుచ్చుకుంటేనే విలవిల్లాడతావు. హంసకూడా నీ వంటి ప్రాణే కదా ! ఇలా చేయడం తగినదేనా ?

**దేవదత్తుడు** : అవన్నీ నాకనవసరం. నా బాణం దెబ్బతో కిందపడింది. ఈ హంస నాదే. దీనిని నాకివ్వు.

**గౌతముడు**: దేవదత్తా ! రాజులకు రక్షించడమే విధి. కానీ బాణాలు వేసి జంతువులను చంపడం మంచిది కాదు.హింసను ఆచరించడం వల్ల సమస్త భూమండలం నశించి పోతుంది. మానవత్వాన్ని కాదని రాక్షసత్వాన్ని తలకెత్తుకున్నావు.

**దేవదత్తుడు**: ఓ రాజపుత్రా! నేను కూల్చిన హంసను దాస్తావెందుకు ? నా పక్షిని నాకు ఇవ్వు

**గౌతముడు** :నేను ఇవ్వను. ఇది నాది.

**దేవదత్తుడు** : కాదు, అది నాది

**గౌతముడు** : సరే. న్యాయాధికారి వద్ద తేల్చుకొందాం. పోదాం పదం.

**దేవదత్తుడు** : సరే వెళదాం.

**రాజసభలో న్యాయాధికారి వద్ద దేవదత్త, గౌతములు**

**దేవదత్తుడు**: న్యాయమూర్తిగారూ! నేను వేసిన బాణంతో ఇది కింద పడింది ఈ హంస నాదే .

**గౌతముడు**: ఇది నా పాదాల చెంత వాలింది. దీనికి పరిచర్యలు చేశాను. ఈ రాయంచ నాదే.

**న్యాయాధికారి** : మీరిద్దరికీ ఒక విషయం చెబుతున్నా వినండి. హంసను ఈ రత్నపీఠంపై పెడతాను. మీరు దానిని రమ్మని పిలవండి. ఎవరిచేతిపై అది వాలుతుందో, ఆ హంస వారికే చెందుతుంది.

**దేవదత్తుడు**: అలాగే, ముందు నేనే పిలుస్తాను. ఓ హంసా ! ఇటురా ! ఇటురా! అని గంభీరంగా పిలిచాడు. (అది రాలేదు)

**గౌతముడు**: చెల్లిరావె, మంచి మల్లిరావె, జాబిల్లి రావె, హంసతల్లి రావె అంటూ హంసను పిలిచాడు.

(*హంస గౌతముడిచేతిలో వాలింది*)

**సభ్యులందరూ జయజయధ్వానాలు పలికి సిద్ధార్థుడిని అభినందించారు.**

**III. భాషాంశాలు : (11 మార్కులు)**

**6.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U | |
| ఎ క్క డ | నో జ నిం | చి,ప ర | మే శ్వ రు | డి చ్చి న | గా లి పీ | ల్చి ,వే | |
| భ | ర | న | భ | భ | ర | వ | - ఉత్పలమాల |

ఎన్. పార్థసారథి — పాఠశాల సహాయకులు (తెలుగు) — 9866647047

7. మిక్కిలి ప్రమాదంతో కూడిన పనిని చేయుట — అనే సందర్భంలో ఉపయోగిస్తారు

8. ఉత్కృష్టం = ఉన్నతం/గొప్ప

9. కౌముది = వెన్నెల, చంద్రిక,జ్యోత్స్న  (పర్యాయ పదాలు)

10. నిత్యము — నిచ్చెలు (వికృతి)

11. పుత్రుని పుత్రుడు (మనుమడు)

12. వసుధ + ఏక (వృద్ధి సంధి)

13. పురాణమును, ఇతిహాసమును

14. రవిచే జామకాయ తినబడింది

ఎన్. పార్థ సారధి — పాఠశాల సహాయకులు (తెలుగు) — 9866647047